ప్రజాశక్తి

ఆదివారం 9 ఫిబ్రవరి 2025

8 పేజీలు






విశాఖపట్నం అనకాపల్లి

భూ జీవోల జాతర !

- విఎంఆర్‌డిఎ, అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో జారీ చేసిన పాత ఉత్తర్వులు రద్దు
- భూములపై దృష్టిసారిస్తున్న అధికార పెద్దలు
- మిగులు భూముల క్రమబద్ధీకరణకు తాజాగా జీవో నెంబర్ 84 విడుదల

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలోని 'కూటమి' సర్కారు భూములకు సంబంధించిన పలు జీవోలను జారీచేస్తూ తనదైన శైలిలో ఫైళ్లు చకచకా నడిపేందుకు యత్నాలు చేస్తోంది. గతంలో విఎంఆర్‌డిఎ మాస్టర్ ప్లాన్ కోసం గత ప్రభుత్వం ఇచ్చిన జిఒ నెంబర్ 136ను కూటమి ప్రభుత్వం ఇటీవలే రద్దు చేసింది. గత ప్రభుత్వంలో మాస్టర్ ప్లాన్‌ను తమ లే అవుట్ల వద్ద రోడ్లకు వాడుకున్నారని వైసిపి నేతలపై టిడిపికి చెందిన ఎంఎల్‌ఎలు, నాయకులు చేసిన ఆరోపణలు, ఫిర్యాదులతో రాష్ట్ర ప్రభుత్వం పాత జీవోను పక్కనపెట్టింది. ఈ నేపథ్యంలో విఎంఆర్‌డిఎలో మాస్టర్ ప్లాన్ అమలుకు కసరత్తు మొదలైంది.



తాజాగా అర్బన్ ల్యాండ్స్‌పై..

తాజాగా పట్టణ గరిష్ట పరిమితి చట్టం (అర్బన్ ల్యాండ్ సీలింగ్)నకు సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 36ను టిడిపి సర్కారు రద్దు చేసింది. పట్టణాల్లో భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి 2025 డిసెంబరు 31లోగా అభ్యంతరాలు తెలపవచ్చని, దరఖాస్తులు చేసుకోవచ్చని వెల్లడించింది. అప్పటి ప్రభుత్వంలో కొంతమంది పెద్దలు తమ లే అవుట్లకు మాస్టర్ ప్లాన్ వాడుకుని సొమ్ములు చేసుకున్నారని విఎంఆర్‌డిఎ విషయంలో ఎలాగైతే అధికార తెలుగుదేశం పార్టీ నేతలు, కొంతమంది ఎంఎల్‌ఎల ఫిర్యాదుతో ప్రభుత్వం కదిలిందో అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయంలోనూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 27ను జనవరి 27న జారీచేస్తూ అమలు చేసేందుకు ఆదేశాలను ఇచ్చేసింది. క్రమబద్ధీకరణ కోసం ఆక్రమణదారులెవరైతే ఉన్నారో జివిఎంసి పరిధిలో 2019 మే 1కి ముందు నుంచి సదరు భూమి వారి ఆక్రమణలో ఉన్నట్టుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నిర్మాణం తాలూకా జివిఎంసి అప్రూవల్ ప్లాన్, ఇంటి పన్ను రశీదు, కరెంట్ బిల్లు రశీదు, వాటర్ ట్యాక్స్ రశీదుల నకళ్లతో పాటుగా దరఖాస్తును సంబంధిత ప్రభుత్వ కార్యాలయంలో ఈ ఏడాది డిసెంబరు 31లోగా సమర్పించేందుకు ప్రభుత్వం అనుమతులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది.

ఏం జరుగబోతోంది ?

ఎండాడ, సాగర్‌నగర్, రుషి కొండ, మధురవాడ, మిగతా 2లో..



సదస్సులో మాట్లాడుతున్న బేబిరాణి

స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచాలి

సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు బేబిరాణి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వివిధ ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్నటువంటి ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం పథకం, విఒఎ, ఆర్‌పి, స్కూల్ ఆయాలు తదితర కార్మికులందరికీ వేతనాలు పెంచాలని సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో స్కీమ్ వర్కర్ల సదస్సు జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్వాడీ కార్యకర్తలు 42 రోజులు, మున్సిపల్ కార్మికులు 16, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 22 రోజులు పాటు సమ్మెలు చేశారని, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్స్ ఆయాలు చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించారని గుర్తుచేశారు. ఈ పోరాటాల సందర్భంగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే స్కీం వర్కర్లు అందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు కావొస్తున్నా ఇంతవరకు స్కీం వర్కర్ల సమస్యలపై మాట్లాడలేదన్నారు. వారి జీతాలు పెంచలేదన్నారు. గత ప్రభుత్వం స్కీం వర్కర్లతో కుదుర్చుకున్న మిగతా 2లో..

భీమిలి బీచ్‌లో రిసార్టులు, రెస్టారెంట్లపై సర్వే

▶ వార్త మెయిన్‌లో...

ఉక్కు కార్మికులకు వేతన బకాయి చెల్లించాలి

▶ వార్త మెయిన్‌లో..

వాల్తేరు డివిజన్ మొత్తాన్ని సౌత్‌కోస్ట్‌లోనే ఉంచాలి

▶ వార్త మెయిన్‌లో..

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

పట్టుబడిన 12 మంది - 137 బ్యాంక్ అకౌంట్స్ సీజ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం కేంద్రంగా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి శనివారం మీడియాకు తెలిపారు. ముందుగా అందిన సమాచారం ప్రకారం పెద వాల్తేరు డాక్టర్స్ కాలనీ గాయత్రీ టవర్స్ సమీపంలోని ఒక ఇంటిపై సైబర్ క్రైమ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు జరిపారు. అక్కడ ఒక నిందితుడు పట్టుబడ్డాడు. అతని నుండి ఒక ల్యాప్‌టాప్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి పోలీసులు మరింత లోతుగా విచారణ జరిపారు. 137 బ్యాంకు అకౌంట్ల ద్వారా ఇప్పటి వరకూ సుమారు రూ.400 కోట్ల లావాదేవీలు నిర్వహించినట్టు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి కీలక నిందితుడు కె.జిలానిని ఈ నెల 6వ తేదీన గోవాలో అరెస్టు చేశారు. శనివారం విశాఖపట్నానికి తీసుకొచ్చారు. ఈ కేసులో ఇప్పటి వరకూ ప్రధాన నిందితునితోపాటు అడ్డూరి సుఖ వర్మ, లగుడు రవికుమార్, గుడ్డాల రమణ, కోరాడ శ్రీనివాసరావు, గెడ్డం మహేష్, మడక రామకృష్ణ, ఆరిపాక శ్రీనాథ్, కాట్రా సిమ్రాన్ జ్యోతిసింగ్, కండికట్టు కమల్‌నాథ్, దూడ రాజు, సోమరాజు, సతీష్‌లను అరెస్టు చేశారు. ఇంకా మరికొంతమంది బెట్టింగ్ ముఠా సభ్యులను, జూదగాళ్ల అకౌంట్ సప్లయర్లను అరెస్టు చేయాల్సి ఉందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని, ప్రజలెవరూ బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్లొద్దని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ బెట్టింగ్ నిర్వహించినా, నిర్వహిస్తున్నా, వారికి సహకరించినా, బెట్టింగ్‌లో పాల్గొన్నా చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మరిన్ని రైళ్ల రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సికింద్రాబాద్ డివిజన్‌లోని ఖాజీపేట - విజయవాడ సెక్షన్‌లోని ఖమ్మం స్టేషన్ వద్ద నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా మరికొన్ని రైళ్లు రద్దయ్యాయి. కొన్నింటిని అధికారులు దారి మళ్లించారు. కొద్ది రోజులుగా ఈ మార్గంలో రైళ్ల రద్దు కొనసాగుతున్న విషయం తెలిసిందే. రైల్వే అధికారుల సమాచారం మేరకు.. 18519 విశాఖపట్నం - ముంబయి ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు, 18520 ముంబయి - విశాఖపట్నం ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 12 నుంచి 22 వరకు రద్దయ్యాయి. అదేవిధంగా 18111 టాటానగర్ - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ఫిబ్రవరి 13న, 18112 యశ్వంత్‌పూర్ - టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌ను ఫిబ్రవరి 9, 16 తేదీల్లో రద్దు చేశారు.

దారి మళ్లింపు ఇలా..

18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ రైలు ఫిబ్రవరి 17 నుండి 19 వరకు విజయవాడ- గుంటూరు- పగిడిపల్లి- సికింద్రాబాద్ మీదుగా దారి మళ్లించిన మార్గంలోనూ, 18046 హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఫిబ్రవరి 18 నుంచి 20 వరకు సికింద్రాబాద్ - పగిడిపల్లి - గుంటూరు - విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలోనూ నడువనుంది. కావున పై తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగామ, ఆలేరు, భువనగిరి ప్రాంతాల్లో ఈ రైళ్ల సేవలు ఉండవు. 11019 సిఎస్‌టి - ముంబయి - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు వాడి, వికారాబాద్, సికింద్రాబాద్, గుంటూరు, విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. 11020 భువనేశ్వర్ - సిఎస్‌టి ముంబయి రైలు ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు విజయవాడ, గుంటూరు, సికింద్రాబాద్, వికారాబాద్, వాడి మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. కావున పై తేదీల్లో కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర ప్రాంతాల్లో ఈ రైళ్ల సేవలు ఉండవు. 22849 షాలిమార్ - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 19న విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, సికింద్రాబాద్ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. కావున ఈ రైలు సేవలు రాయనపాడు, వరంగల్, ఖాజీపేటలకు అందుబాటులో ఉండవు.



వందే భారత్ రైళ్ల రీషెడ్యూల్

20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 19, 20 తేదీల్లో విశాఖపట్నం నుంచి ఉదయం 5.45 గంటలకు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

భూ జీవోల జాతర !

మాధవధార, మురళీనగర్ వంటి చోట్ల అనేక అక్రమ లే అవుట్‌లు ఇప్పటికే వెలిశాయి. దురాక్రమణలు పెద్ద ఎత్తున సాగాయి. ఇవన్నీ ఈ క్రమబద్ధీకరణలో నూటికి 70 శాతం క్లియర్ అయిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు ఎండాడ సర్వే నెంబర్ 1 కొండపై ఇష్టారాజ్యంగా పట్టాలు జారీ అయ్యాయి. వీటన్నిటికీ రశీదులు, బిల్లులు తయారు చేసేందుకు ఎలాగూ ఏడాది సమయం ఉన్నందున నేతలు పోటీ పడుతున్నారు.

స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచాలి

ఒప్పందాలను కూడా ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రోజు రోజుకూ పని భారం పెంచుతూ మానసికంగా, శారీరకంగా కార్మికులను ఒత్తిడికి గురి చేస్తోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులకు దిగి ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున చలో విజయవాడకు తరలి వస్తామని హెచ్చరించారు. సదస్సులో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మణి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటలక్ష్మి, దేవి, ఆశా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, మేరీ, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భవాని, మంగశ్రీ, విఒఎల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అపర్ణ, కంచమ్మ, ఇంటిపనివారి సంఘం నాయకురాలు కుమారి, ఆర్‌పిల సంఘం నాయకులు మల్లీశ్వరి, ఝాన్సీ, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కో - కన్వీనర్ సీతాలక్ష్మి, పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు పాల్గొన్నారు.

మరిన్ని రైళ్ల రద్దు, దారి మళ్లింపు

బయలుదేరాల్సి ఉండగా 1.15 గంటల ఆలస్యంగా ఉదయం 07.00 గంటలకు బయలుదేరుతుంది. 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందేభారత్ ఫిబ్రవరి 19, 20 తేదీల్లో మధ్యాహ్నం 15.00 గంటలకు బయలుదేరాల్సి ఉండగా 1.15 గంటల ఆలస్యంగా సాయంత్రం 16.15 గంటలకు బయలుదేరుతుంది.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇఎఎస్.శర్మ తదితరులు

వర్గీకరణ-వక్రీకరణ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సమాజంలో అట్టడుగు సామాజిక దళిత వర్గంలో మరింత వెనుకబడిన దళితులుగా రెల్లిలు ఉన్నారని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ అన్నారు. నగరంలోని రాంనగర్ రెల్లి వీధి అంబేద్కర్ విగ్రహ ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో మంగళగిరి ప్రసాదరావు రాసిన వర్గీకరణ-వక్రీకరణ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నగరంలో 400 వరకు మురికివాడలు ఉన్నాయన్నారు. వీటిలో నివసిస్తున్న వారిలో అధిక శాతం మంది రెల్లిలు ఉన్నారని తెలిపారు. రెల్లిలు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయక తప్పదన్నారు. షెడ్యూల్ కులంలో కూడా అనేక అసమానతలు ఉన్నాయి కనుక అందులో కూడా వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించిందని తెలిపారు. మోడీ పుణ్యమా అని 2011 తర్వాత జనాభా లెక్కల సేకరణ జరగలేదన్నారు. ఇందువల్ల అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. రెల్లిల సమస్యలపై మంగళగిరి ప్రసాదరావుకు పూర్తి అవగాహన ఉందని, ఆయన రచించిన పుస్తకాన్ని రెల్లిలు అందరూ చదవాలని అన్నారు. పుస్తక రచయిత మంగళగిరి ప్రసాదరావు మాట్లాడుతూ రెల్లిలలో 12 ఉప కులాలు ఉన్నాయని చెప్పారు. దళిత కులాలలో ఒకటి, రెండు కులాలు మాత్రమే అభివృద్ధి చెందాయని, మిగిలిన కులాలకు అభివృద్ధి ఫలాలు అందలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రెల్లి నాయకులు చిట్టిబాబు, చెంబు భాస్కరరావు, బంగారి రఘు, పి.రాము పాల్గొన్నారు.

జనగణన చేపట్టాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జనగణన చేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం జెఎసి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు విజ్ఞప్తి చేశారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన 50 బిసి సంఘాలను ఒక తాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. జెఎసి జిల్లా నూతన అధ్యక్షునిగా బూరాడ వెంకట రమణను నియమించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జెఎసి గౌరవ అధ్యక్షులు పి.వెంకటరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి రఘు పాల్గొన్నారు.

బిజెపి సంబరాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై బిజెపి జిల్లా కమిటీ హర్షం వెలిబుచ్చింది. అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమ పార్టీకి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరశు రామరాజు పేర్కొన్నారు. ఢిల్లీలో బిజెపి ఘన విజయాన్ని పురస్కరించుకుని లాసన్స్ బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఎం.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుస్థానం ఏడో వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గురుస్థానం పాఠశాలల ఏడో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఉదయం మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) కె.లత మాధురి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు విలువైన సలహాలు ఇస్తూ ఆమె తన ప్రసంగాన్ని కొనసాగించారు. గురుస్థానం డైరెక్టర్ ఎస్.ఖాన్ మాట్లాడుతూ పాఠశాల ఏడో వార్షికోత్సవాన్ని ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డ్యాన్సులతో వేదిక దద్దరిల్లింది. స్కూల్ డైరెక్టర్ ఎస్.ఖాన్, గౌరవ అతిథి ఎసిపి వెంకటరావు, ఏక్యూజే కళాశాలల వైస్ చైర్మన్ ఫారూఖీ, ఇడి నిషా, ప్రిన్సిపాల్ గౌసియా బేగం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చిన్నారులతో డిసిపి లతా మాధురి, ఫారుఖీ, ఖాన్ తదితరులు

హెరిజోన్ కేర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మహిళల ఆరోగ్య సంరక్షణ నిమిత్తం సమగ్ర హెల్త్ ఇన్సూరెన్స్ హెరిజోన్ కేర్‌ను ఆవిష్కరించినట్లు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సిఇఒ తపన్ సింఘేల్ మీడియాకు తెలిపారు. ఈ సమగ్ర పాలసీ తీవ్రమైన అనారోగ్యం, ప్రసూతి, పునరుత్పత్తి ఆరోగ్యం, వెల్‌నెస్ తదితర వాటి కోసం ఉపయోగపడుతుందని చెప్పారు. ఇది మహిళలకు వారి జీవితంలో ఆర్థిక భద్రతను అందిస్తుందన్నారు. వారి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిందన్నారు.

IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.A. 15/2024 in E.P. No.96/2017 in O.S. No.807/2014

Between:
Smt. Gunturu Parvathi ...Petitioner/D.Hr
And:
Sri. Achanta Ravi Kumar ...Respondent/J.Dr

Notice to J.Dr/Respondent:
Sri. Achanta Ravi Kumar
S/o. A. Sambasiva Rao,
r/o. MIG-C-330, Sagar Nagar,
Visakhapatnam-45.

It is to inform you that the Petitioner/D.Hr i.e., Smt. Gunturu Parvathi W/o. G. Narayana Murthy, R/o. LIG-B-347, 8th Ward, Sagar Nagar, Visakhapatnam filed an E.A. 15/2024 in E.P. No.96/2017 in O.S.No. 807/2014 for recovery of deposited amount in E.P. etc., against the J.Dr/defendant Sri. Achanta Ravi Kumar S/o. A. Sambasiva Rao, r/o. MIG-C-330, Sagar Nagar, Visakha patnam-45, on the file of Hon'ble XII Addl. District Judge at Visakha patnam. Therefore, you are hereby directed to attend before this Honourable court on **21-02-2025** at about **10:30 am** in the morning either in person or through an Advocate for further proceedings failing which the matter will be decided by the Hon'ble court.

Sri. BERI THATHARAO
Advocate
HIG-II-113, Sagar Nagar,
Visakhapatnam-45
Visakhapatnam Cell No.6303406325
Dt:08-02-2025 6281714568

IN THE HON'BLE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. No. 36 / 2024

Between:
Konala Vijaya Bhaskara Reddy ... Plaintiff
And:
Nekkalapu (Reddy) Krishnaveni and another ... Defendants

SUMMONS

To,
Defendant No.2
N.Sunitha,
D/o. Late Nekkalapu
Surya Chandra Vara Prasada Rao,
Hindu, aged 45 years,
House wife Flat No. 307,
Sri Krishna Residency
Sirugudi Nagar,
Near SBI Branch,
Yendada, Visakhapatnam.

Please take summons that the above O.S. stands posted to Date 25-2-2025 for your appearance you should appear in person or through an advocate at 10-30 A.M. on the above said date in the above said court. if you fails to appear on the said date. The above O.S. will be decided in your absence and set exparte.

A.V.V.E.RADHA KRISHNA
Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 3/2024 in O.S. 36 / 2024

Between:
Konala Vijaya Bhaskara Reddy ... Petitioner
And:
Nekkalapu (Reddy) Krishnaveni and another ... Respondents

NOTICE

To,
Respondent No.2
N.Sunitha,
D/o. Late Nekkalapu
Surya Chandra Vara Prasada Rao,
Hindu, aged 45 years,
House wife Flat No. 307,
Sri Krishna Residency
Sirugudi Nagar,
Near SBI Branch,
Yendada, Visakhapatnam.

Please take notice that the above I.A. stands posted to Date 25-2-2025 for your appearance you should appear in person or through an advocate at 10-30 A.M. on the above said date in the above said court. if you fails to appear on the said date. The above I.A. will be decided in your absence and set exparte.

A.V.V.E.RADHA KRISHNA
Advocate
Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.No.547/2022 in A.C.P.No. 24/2013

Between:
M/s.MARGADARSI CHIT FUND PVT. LTD., VIZIANAGARAM BRANCH. ... DECREE HOLDER
And:
Mr.M.VENKATESWARA RAO & 6 OTHERS . . . JUDGEMENT DEBTORS
To
1st JDR: Mr.Munaga Venkateswara Rao, S/o.Late. Satyanarayana, Hindu, 35 years, PROP: Vijayawada Tractor Spares, Shop No.14, PSR Complex, Near Leela Mahal Theartre, Visakhapatnam, R/o.8-12-76/5, Nagojipea, Visakhapatnam.
5th JDR: Mr.Munaga Sridhar Kumar, S/o.Late.Satyanarayana, Hindu, 34 years, PROP: M/s.Sri Vijaya Durga Automobiles, 26-26-41, Town Kotha Road, Visakhapatnam. R/o.Flat No.301, Akbar Residency, 3rd Floor, Town Kotha Road, Visakhapatnam.

//NOTICE//
Under Order 21 Rule 22 of the CPC against JDRS 1 & 5

Whereas the above named decree holder has made appalication to this Court for execution of decree in ACP No. 24/ 2013 more than two years from the date of decree/award, you are therfore hereby called upon to appear before this Honourable Court on **25-02-2025 at 10.30 A.M.** and show cause as to why decree/ award should not be executed against you after elapse of more than two years after the date of decree/award in the above dispute and if you fail to appear and show cause as stated above, permission will be accorded to the above named decree holder to levy execution against you.

HG: 25-02-2025
P.P.S.ADVOCATES,
Y.SUJATHA,
P.MURALI GOPAL,
J.V.PREM SAI,
Advocates, D.No. 49-19-20
Lalitha Nagar, Visakhapatnam-530016
CELL: 9848320248.

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ చోడవరం IX ADDL. DISTRICT జడ్జి వారి కోర్టులో
O.S. 297 / 2018 I.A. 415 / 2024

పిటిషనరు / వాది:
గోగినేని సత్యవాణి Rep.by her General Power Attorney Holder @ గోగినేని సుధాకరరావు
రెస్పాండెంట్లు / ప్రతివాద్లు
కూరెళ్ల పరిమిలా పరమేశ్వరి and 4 others
టు:
Proposed LR-8వ రెస్పాండెంటు
కేతవరపు శివజ్యోతి, **D/o.** వరప్రసాదరావు
డో.నెం. 18-208/4, కో-ఆపరేటివ్ కోలనీ
చోడవరం గ్రామం, చోడవరం మండలం,
అనకాపల్లి జిల్లా.

పైనెంబరు దావాలో చనిపోయిన 1వ ప్రతివాద్కి మిమ్ములును వారసుగాను, 8వ ప్రతివాదిగాను చెర్పించి కోరుచూ పిటిషనర్ పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నందున యిందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నఎడల **తే: 10-3-2025దిని ఉదయం 10-30 ని॥లుకు** పై కోర్టులో స్వయంగా గాని, మీ యొక్క అడ్వకేటుగారు ద్వారా గాని హాజరు అయ్యే మనవిచేసుకోవలెయును. లేనిచో మీ పరోక్ష మందు పైనెంబరు పిటిషను తీర్మానించడ మగునని మీకు యిందుమూలంగా తెలియ జేయడమైనది.

ఎస్.నరిశింగరావు
పిటిషనరు తరపు అడ్వకేట్,
చోడవరం చోడవరం.
తే:9-2-2025 సెల్: 9247729117

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ చోడవరం IX ADDL. DISTRICT జడ్జి వారి కోర్టులో
O.S. 297 / 2018 I.A. 413 / 2024

పిటిషనరు / వాది:
గోగినేని సత్యవాణి Rep.by her General Power Attorney Holder @ గోగినేని సుధాకరరావు
రెస్పాండెంట్లు / ప్రతివాద్లు
కూరెళ్ల పరిమిలా పరమేశ్వరి and 4 others
టు: Proposed LR - 8వ రెస్పాండెంటు
కేతవరపు శివజ్యోతి, **D/o.** వరప్రసాదరావు
డో.నెం. 18-208/4, కో-ఆపరేటివ్ కోలనీ
చోడవరం గ్రామం, చోడవరం మండలం,
అనకాపల్లి జిల్లా.

పైనెంబరు దావాలో చనిపోయిన 1వ ప్రతివాది తాలూక వారసులను చెర్పించికోరి దాఖలు చేసిన వారసు పిటిషను దాఖలు చేయుటలో అయిన 1921 రోజులు అలస్యం Condon చేయిపించి కోరుచూ పిటిషనర్ పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నందున యిందువిషయమై మీకు ఆక్షేపణలలు ఉన్న ఎడల **తే:10-3-2025దిని ఉదయం 10-30 ని॥లుకు** పై కోర్టులో స్వయంగా గాని, మీ యొక్క అడ్వకేటుగారు ద్వారా గాని హాజరు అయ్యే మనవిచేసుకోవలెయును. లేనిచో మీ పరోక్ష మందు పైనెంబరు పిటిషను తీర్మానించడమగునని మీకు యిందు మూలంగా తెలియ జేయడమైనది.

ఎస్.నరిశింగరావు
చోడవరం పిటిషనరు తరపు అడ్వకేట్,
తే:9-2-2025 చోడవరం.

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ చోడవరం IX ADDL. DISTRICT జడ్జి వారి కోర్టులో
O.S. 297 / 2018 I.A. 414 / 2024

పిటిషనరు / వాది:
గోగినేని సత్యవాణి Rep.by her General Power Attorney Holder @ గోగినేని సుధాకరరావు
రెస్పాండెంట్లు / ప్రతివాద్లు
కూరెళ్ల పరిమిలా పరమేశ్వరి and 4 others
టు: Proposed LR - 8వ రెస్పాండెంటు
కేతవరపు శివజ్యోతి, **D/o.** వరప్రసాదరావు
డో.నెం. 18-208/4, కో-ఆపరేటివ్ కోలనీ
చోడవరం గ్రామం, చోడవరం మండలం,
అనకాపల్లి జిల్లా.

పైనెంబరు వారసు పిటిషను దాఖలు చేయుటలో అయిన 1921 రోజులు అలస్యం వలన కలిగిన abatement ను set aside చేయిపించి కోరుచూ పిటిషనర్ పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నందున యిందు విషయమై మీకు ఆక్షేపణలలు ఉన్న ఎడల **తే:10-3-2025 దిని ఉదయం 10-30 ని॥లుకు** పై కోర్టులో స్వయంగా గాని, మీ యొక్క అడ్వకేటుగారు ద్వారా గాని హాజరు అయ్యే మనవి చేసుకో వలెయును. లేనిచో మీ పరోక్ష మందు పై నెంబరు పిటిషను తీర్మానించడమగునని మీకు యిందు మూలంగా తెలియజేయడమైనది.

ఎస్.నరిశింగరావు
చోడవరం పిటిషనరు తరపు అడ్వకేట్,
తే:9-2-2025 చోడవరం.

విశాఖ పోర్టు రహదారి విస్తరణలో పర్యావరణానికి తూట్లు!

- గ్రీన్‌బెల్ట్‌లోని చెట్లు, సహజసిద్ధ గెడ్డలు మాయం
- ఆందోళన చెందుతున్న కాలుష్యబాధిత ప్రజలు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టని అధికారులు



గ్రీన్ బెల్ట్ స్థలంలో తొలగించిన చెట్లు

ప్రజాశక్తి -గాజువాక : షీలా నగర్ టోల్‌గేటు నుంచి విశాఖ పోర్టు వరకు ప్రస్తుతం ఉన రోడ్డుకు రెండువైపులా విస్తరణ పనులు చేపట్టే పనులు చకచకాచేస్తున్నారు. రోడ్ల విస్తరణ పేరుతో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న గ్రీన్ బెల్ట్ స్థలాలు తొలగించి, ఆ స్థలంలో ఉన్న చెట్లను కూడా నరికి గ్రీన్ బెల్ట్ నాశనం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విశాఖపట్నం పోర్ట్ కాలుష్యం నుంచి రక్షణకు కొన్నేళ్ల క్రితం షీలా నగర్ రహదారి విలువైపులా భారీ చెట్లను పెంచారు.కాలుష్యం తగ్గాలనే లక్ష్యంతో పెంచిన వీటి వల్ల కొంతమేర ప్రయోజనం ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా చెట్లను నరికేయడం, ఇరువైపులా రోడ్డు విస్తరణ పేరుతో పక్కనున్న గెడ్డలను మాయం చేస్తుండడంతో కాలుష్యం కోరలు చాచడం ఖాయమని ఆందోళన వ్యక్తమౌతోంది. నరికేసిన చెట్లు స్థానంలో కొత్తగా వేరు చోట మొక్కలు, నాటడం, చెట్లను పెంచడం వంటి చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలున్నాయి. అంతేకాక ఏళ్లనాటి గెడ్డలను పూడ్చేస్తుండడంతో భవిష్యత్‌లో ముంపుతోపాటు ఇతరత్రా సమస్యలు ఉత్పన్నమౌతాయనే ఆందోళన ఉంది.

ఇప్పటికే పంచివటి, అక్కిరెడ్డిపాలెం, మింది, రాంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు కంపెనీల నుంచి వచ్చే వివిధ రకాల కాలుష్యంతో ఇప్పటికే ఇబ్బందులు పడుతూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇపుడు ఏకంగా చెట్లను నరికేయడం, గెడ్డలను కప్పేయడంతో కొత్త సమస్యలు తలెత్తడం ఖాయమని, కాలుష్యం మరింత విజృంభిస్తుందని కలవరం చెందుతున్నారు. ఇప్పటికే విశాఖ డెయిరీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడి అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు అదేవిధంగా పాత గాజువాక నుండి షీలానగర్ టోల్ గేట్‌కు వెళ్లే మార్గంలో భారీ గడ్డను కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేయబడుతున్నారు. సహజ సిద్ధమైన గెడ్డను మూసేయడం వల్ల వర్షాకాలంలో వర్షం ఎటువైపు వెళ్తాలనేది అధికారులు డిజైన్ చేయకుండా వదిలేశారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదం జరుగుతాదా అనేది స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మేఘాద్రి గెడ్డ నుంచి సముద్రంలోకి నీరు వెళ్లేందుకు వీలుగా బ్రిటీషర్ల కాలం నాటినుంచి ఉన్న గెడ్డను ఇపుడు కప్పేసి, మాయం చేసి రహదారి నిర్మాణం చేపడుతున్నారు. ఇప్పుడు నిత్యం ప్రవహించే నీరు ఏ విధంగా ప్రవహిస్తాదనేది అధికారులు నిర్ణయించలేదు. వర్షాకాలంలో నీరు ఉధృతి పెరిగితే పరిస్థితి ఏంటని తలలు పట్టుకుంటున్నారు. ఒకదాని వెంట ఒకటిగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే, పర్యావరణనానికి హాని కలిగించే తప్పులను ఒకదాని వెంట మరొకటిగా అధికారులు చేసుకుంటూ పోతున్నారని, వీటి పర్యావసాలకు ఎవురు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. స్థానిక అధికార, విపక్షాలకు చెందిన నేతలు సైతం వీటిపై ప్రజలకు అనుకూలంగా మాట్లాడుతూ, ప్రకటనలను చేస్తుండగా, మరోవైపు అధికారులు తమమానాన తాము పనులను వేగవంగం చేస్తుండడంపై బాధిత ప్రజల్లో ఆందోళన వ్యక్తమౌతోంది.

దీనిపై ప్రభుత్వం, అధికారులతోపాటు పోర్టు యాజమాన్యం ప్రత్యామ్నాయాలను ఆలోచించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



గెడ్డను కబ్జా చేసి రహదారి నిర్మాణానికి చర్యలు

నేరాలు ఘోరాలు

కోడి పందేల శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట :మండలంలోని మంగళాపురం గ్రామ శివారులో శనివారం కోడి పందేలు శిబిరంపై పోలీసులు దాడి చేశారు. అక్కడ కోడి పందేలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి నుండి రెండు కోడి పుంజులను రూ.1600 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే గుంటాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.1400 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎ.శ్రీనివాసరావు తెలిపారు.

రావికమతం: మండలంలోని కొట్నాబల్లి గ్రామంలో శనివారం కోడిపందాలు నిర్వహిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు రావికమతం ఎస్.ఐ రఘువర్మ తెలిపారు. కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు కోడిపందెం రాయుళ్ళ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నా మన్నారు. వారి వద్ద ఉన్న రెండు కోళ్లు, రూ.1730 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

గంజాయితో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-గొలుగొండ : ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి తరలిస్తున్న రెండు కిలోల గంజాయితో ఇద్దరిపై కేసు నమోదు చేశామని కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కృష్ణదేవిపేట ఆర్టీసి బస్ స్టేషన్ వద్ద గంజాయితో వేచి ఉండగా అనుమానం వచ్చి పోలీసులు తనిఖీలు చేసినట్లు చెప్పారు. చెన్నైకి చెందిన కె.అప్పు అలియాజ్ రాఘవన్, చింతపల్లి గ్రామానికి చెందిన శ్రావన్ అలియాజ్ బాలకృష్ణపై కేసు నమోదు చేసి వారి వద్ద గంజాయిని స్వాదీనం చేసుకున్నామన్నారు.

న్యాయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న షిప్‌యార్డు సొసైటీ కార్మికులు

ప్రజాశక్తి -ములగాడ : తమకు న్యాయం చేయాలని షిప్‌యార్డు విశ్రాంత ఉద్యోగుల సొసైటీ వేడుకుంది. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబును ఆయన క్యాంపు కార్యాలయంలో షిప్‌యార్డు విశ్రాంత ఉద్యోగుల కుమారులు, సొసైటీ కార్మికులు కలిసి విన్నవించారు. నలభై ఏళ్లుగా షిప్‌యార్డు వర్క్‌ఆర్డర్‌తో పనిచేస్తున్నామని, 271 కుటుంబాలకు చెందిన 1200మందికి పైగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. ఇపుడు వర్క్‌ఆర్డర్ షిప్‌యార్డుకు ఇవ్వకుండా సర్వీస్ కాంట్రాక్టర్‌కు ఇస్తామని యాజమాన్యం చెబుతోందని, దీంతో తామంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సొసైటీ ప్రతినిధులతో యాజమాన్యం చర్చలు జరపనుందని, ఈ నేపథ్యంలో తమ బతుకులు వీధిన పడకుండా న్యాయం చేయాలని కోరారు. దీపిపై ఎమ్మెల్యే గణబాబు స్పందిస్తూ, సొసైటీ సభ్యులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. సోమవారం యాజమాన్యంతో చర్చించిన తర్వాత ఏం జరిగిందో తనకు చెప్పాలన్నారు

బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత



డైరీ ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి-సీతమ్మధార :బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన నూతన డైరీని సీతంపేట పౌర గ్రంథాలయంలో ఆవిష్కరిచారు. ఫోరం అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి బాల్ పురస్కార అవార్డు గ్రహీత ఆకుల సాయి సంహిత, అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి బొల్లాప్రగడ శ్రీసాహితి, జివిఎంసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వివి.వామన రావు, సౌత్ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్ కో ఆర్డినేటర్ పి.రామమోహన్‌రావు, కెజి.ఆసుపత్రి ఆర్ఎంఒ డాక్టర్ డి.భాస్కరరావు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం పాల్గొని, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వామనరావు మాట్లాడుతూ చైల్డ్‌రైట్స్ అవేర్నెస్ ఫోరం వంటి సంస్థలు బాలల హక్కుల పరిరక్షణ, ఉల్లంఘనాంశాలపై ప్రధానదృష్టి సారించాలన్నారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్ కో ఆర్డినేటర్ పి.రామ మోహన్ రావు మాట్లాడుతూ నేటికీ బాలల హక్కుల ఉల్లంఘనలు జరగడం బాధాకరమన్నారు. సామాజిక చైతన్యంతోనే వీటిని రూపుమాపవచ్చన్నారు.

కెజిహెచ్ ఆర్ఎంఒ డాక్టర్ డి.భాస్కరరావు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ అనేది కత్తి మీద సాము వంటిదని బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు నిర్మూలనతో పాటు బాలల సంక్షేమ కార్యక్రమాలపై చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం తనదైనశైలిలో వ్యవహరించి రాష్ట్రంలోనే చక్కని బాలల సంఘంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు .ప్రధాన మంత్రి బాల్ పురస్కార అవార్డు గ్రహీత ఆకుల సాయి సంహిత,అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి బొల్లాప్రగడ శ్రీసాహిత మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు రోలర్ స్కేటింగ్ తదితర ఆటలను ప్రభుత్వం ప్రోత్సహించేలా చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వంటి బాలల సంఘాలు విశేష కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం సభ్యులు కె.ఎల్లయ్య, బి.లవకుశ, ప్రవీణ, బి.సంతోష్, కరుణాకర్, ఎం.హరీష్ కుమార్, బచ్చు లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు అభినందన

ప్రజాశక్తి -ములగాడ: జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించు నగరంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక వాలంటీర్లను శనివారం కాలేజీలో అభినందించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ, వివేకానందుని మార్గం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం, అనుసరనీయమన్నారు.. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, త్యాగాలతోనే గొప్ప కార్యాలు సంభవిస్తాయని నిరూపించిన స్వామి వివేకానందుని మార్గం యువతకు ఆదర్శనీయ మన్నారు..

ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లతోపాటు ప్రోగ్రాం అధికారులు వి.అంజలీదేవి, ఎ. సంధ్యారాణిలను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి, ఇంటర్మీడియట్ ప్రోగ్రాం అధికారి నదియా, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

20లోగా స్కీం ఇళ్లకు దరఖాస్తులు

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి మండలంలో సొంత స్థలం కలిగి పట్టా, ఇంటి పన్ను, రేషన్ కార్డు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌ను సంబంధిత ఆధారాలతో స్కీంఇళ్లకు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఎఇఇ దీపక్ తెలిపారు ఈనెల 23 వరకు ప్రభుత్వమిచ్చిన దరఖాస్తు గడువును సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని తెలిపారు. ఇప్పటివరకు 300 పైబడి దరఖాస్తులు వచ్చాయన్నారు.

ఆర్థిక వ్యవస్థకు ఊతం



కేంద్ర బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న నిపుణులు

ప్రజాశక్తి -మధురవాడ : ప్రైవేట్ రంగ పెట్టుబడులు, సమగ్ర అభివృద్ధిపై కేంద్ర బడ్జెట్ కేటాయింపులు ఎలా ప్రభావం చూపుతాయో అనే అంశాలపై గీతం బిజినెస్ స్కూల్, శనివారం జరిగిన సమావేశంలో నిపుణులు చర్చించారు. బడ్జెట్‌లో దీర్ఘకాలిక పారిశ్రామికవృద్ధి, చిన్న మధ్యతరహ పరిశ్రమలకు మద్దతు, పరిశోధన, అభివృద్ధి, మూలధన వస్తువులపై ఎక్కువ దృష్టి పెట్టడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి ఊతం లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. సమావేశంలో ప్రైవేట్ రంగ పెట్టుబడులు, సమగ్ర అభివృద్ధిపై దాని ప్రభావాన్ని నిపుణులు విశ్లేషించారు.

విశాఖపట్నం పోర్ట్ ఛీఫ్ అకౌంటింగ్ ఆఫీసర్ శరగడం శివకుమార్, సింబయోసిస్ టెక్నాలజీస్ సిఇ.ఓ.నరేష్ కుమార్ ఒరుగంటి, స్టీల్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్ ఆర్య, ఐఐఎమ్-విశాఖ ప్రొఫెసర్ డాక్టర్ కల్యాణ్ కొలుకులూరి, ఆర్థిక నిపుణుడు టి. శ్రీకాంత్, ఛార్టెడ్ అకౌంటెంట్ అవినాష్ కుమార్, గీతం అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం అధిపతి డాక్టర్ జివికె కస్తూరి తదితరులు కేంద్రబడ్జెట్‌పై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి, విశ్లేషించారు. భారత్‌లో పెరుగుతున్న మధ్యతరగతి శక్తిని ఉపయోగించుకోవడం, చిన్న మధ్యతరహ పరిశ్రమలులను బలోపేతం చేయడం, దీర్ఘకాలిక పారిశ్రామిక వృద్ధికి వీలుగా చేసే చర్యలపై దష్టి పెట్టాలని నిపుణులు సూచించారు. గీతం విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటంతోనే రైల్వేజోన్

ప్రజాశక్తి -తగరపువలస : విశాఖ కేంద్రంగా సౌత్‌కోస్ట్ రైల్వే జోన్ సాధన ప్రజా పోరాట విజయమని సిపిఐ భీమిలి ఏరియా సమితి కార్యదర్శి కానూరు రాంబాబు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, విశాఖ కేంద్రంగా వాల్తేరు డివిజన్‌తో కూడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సమావేశంలో పార్టీ సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు, నాయకులు సన్నిబాబు, రమేష్ పాల్గొన్నారు

కేంద్ర బడ్జెట్‌పై చర్చాగోష్టి



బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న నిపుణులు

ప్రజాశక్తి- సీతమ్మధార : సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ (సిడార్), డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుల్లయ్య కాలేజి క్యాంపస్‌లో శనివారం కేంద్ర బడ్జెట్‌పై చర్చా సమావేశాన్ని నిర్వహించింది. ఆంధ్రా విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ప్రొఫెసర్ ఎ. ప్రసన్నకుమార్, నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలమోహన్‌దాస్, ఆర్‌జియుకెటి మాజీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెసి. రెడ్డి, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.సుదర్శనరావు, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ జి. మధుకుమార్ తదితర నిపుణులు చర్చలో పాల్గొన్నారు.

ఆదాయపు పన్ను చిక్కులు, ఆర్థిక వృద్ధి, విద్య, విదేశీ వాణిజ్యం, సమాఖ్య ఆర్థికం, వాణిజ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల పెట్టుబడితో సహ బడ్జెట్‌లోని వివిధ అంశాలపై చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల కలిగే భవిష్యత్తు సవాళ్ళు, నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకతపై నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అయితే, బడ్జెట్‌లో పర్యావరణ స్థితిస్థాపకతకు సమగ్ర విధానం లేదని, వాతావరణ మార్పులను తగ్గించడానికి చొరవ తీసుకోవడానికి తగినంత కేటాయింపులు లేవని విశ్లేషించారు. దేశ ఆర్థిక స్వరూపాన్ని రూపొందించడంలో బడ్జెట్ సామర్థ్యంపై విలువైన దృక్పథాలను అందించిందని, బడ్జెట్ చిక్కులను లోతుగా అర్థం చేసుకోవడానికి చర్చా సమావేశం దోహదపడిందన్నారు. అంతర్దృష్టి ఆలోచనాత్మకం, ఇది బడ్జెట్ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బోధనా సిబ్బందితో పాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో 'అమ్మ' రాజశేఖర్

ప్రజాశక్తి-సీతమ్మధార : రామాటాకీస్ అంబేద్కర్ భవనం వద్ద ఉన్న అన్నక్యాంటీన్‌లో సినీ దర్శకుడు, డాన్స్ మాస్టర్, అమ్మ రాజశేఖర్ జబర్దస్త్ కమెడియన్ నటుడు ముక్కు అవినాష్, 'తల' చిత్రం ద్వారా హీరోగా పరిచయం అవుతున్న నటుడు రాగిణిరాజ్ శనివారం మధ్యాహ్నం భోజనం చేశారు. క్యూలో నిలబడి టోకెన్ తీసుకొని అనంతరం సామాన్య ప్రజలతో కలిసి సంతోషంగా అన్నా క్యాంటీన్‌లో ఆహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తన కుమారుడు రాగిణిరాజ్ హీరోగా పరిచయం అవుతున్న తల చిత్రం ప్రమోషన్‌లో భాగంగా విశాఖపట్నం వచ్చామని, మధ్యాహ్నం భోజన సమయంలో రామా టాకీస్ రోడ్డులో వెళ తుండగా, ఇక్కడున్న అన్న క్యాంటీన్‌ను చూసి, ఆగి అందరితో కలిసి భోజనం చేయడం ఆనందంగా ఉందన్నారు. అన్నక్యాంటీన్ల ద్వారా ప్రభుత్వంనాణ్యమైన భోజనాన్ని పేదలకు అందించడం మంచి పరిణామమన్నారు నటుడు అవినాష్ మాట్లాడుతూ పేదలకు మంచి భోజనంఅందించాలన్న ప్రభుత్వ సంకల్పం అభినందనీయమని, దర్శకుడు అమ్మ రాజశేఖర్ ద్వారా అన్న క్యాంటీన్‌లో సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేయడం తాను జీవితంలో మర్చిపోలేనన్నారు. అనంతరం హీరో రాగిణి రాజ్ మాట్లాడుతూ ఆకలి సమయంలో ప్రభుత్వం మంచి ఆహారాన్ని పేదలకు అన్నక్యాంటీన్ల ద్వారా కేవలం రూ.ఐదుకే అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి తమ టీం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 14న విడుదలౌతున్న 'తల' చిత్రాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - ఆరిలోవ : 2025 - 26 విద్యాసంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు శనివారం ఆరిలోవ తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నవోదయ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష నిర్వహించారు. ప్రవేశపరీక్షకు 423 అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, కేవలం 159 మంది మాత్రమే పరీక్ష రాశారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -ఉక్కునగరం : 375 ప్రకరణలతో, ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగ రూపకల్పనకు అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని ఆంధ్రయూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రియాంక అన్నారు. శనివారం ఉక్కునగరంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ అవగాహన సదస్సులో మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిషత్‌లో కీలకంగా వ్యవహరించిన అంబేద్కర్ రాజ్యాంగ రచనకు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా తీవ్రంగా శ్రమించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఉత్తమమైన రాజ్యాంగం రూపొందించారన్నారు.. రాజ్యాంగ పీఠికలోని సామ్యవాద, లౌకిక అంశాలు ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఇచ్చిందని, అవగాహనతో వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనేక హక్కులను కల్పించిన రాజ్యాంగం ప్రజల చేతిలో ఆయుధమని, జీవించే హక్కు, వాక్ స్వాతంత్రం ,మత స్వేచ్ఛ వంటి అనేక మౌలిక అంశాలకు పరిష్కారం చూపించిందన్నారు. స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ కంచర్ల సంజీవరావు



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రియాంక, తదితరులు

మాట్లాడుతూ.వేల సంవత్సరాలు వివక్షకు గురైన ప్రజలకు రాజ్యాంగం ఎన్నో అవకాశాలు కల్పించిందని, వాటిని తెలుసుకొని ప్రభుత్వం నుండి రాబట్టుకోవడానికి ఐక్యంగా కదలాలని పిలుపునిచ్చారు. సదస్సులో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.కృష్ణారావు, ఒబిసి నాయకులు శ్రీనివాసరావు కెవిపిఎస్ నాయకులు కె.వి రత్నం ,చిరంజీవి ,వైటిదాస్ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ ఔన్నత్యాన్ని విశ్లేషించారు . ప్రజా నాట్య మండలి కళాకారులు అభ్యుదయ గేయాలు ఆలపించారు.

డీవార్మింగ్‌డేను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి- సీతమ్మధార: ఈనెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ .పి.జగదీశ్వరరావు ఆదేశించారు. శనివారం జిల్లా ప్రోగ్రాం అధికారులకు పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు జూమ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో 10న డీవార్మింగ్‌డే సందర్భంగా జిల్లాలో 1 నుంచి 19ఏళ్ల వయస్సుగల గుర్తించిన 5,20,891 బాలబాలికలతో ఆల్బెండజోల్ మాత్రలను మింగించనున్నట్లు తెలిపారు.రెండేళ్లలోపు పిల్లలకు సగం మాత్ర ముక్కను, 2-3ఏళ్ల వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి తాగించాలని ఆదేశించారు. 3-19ఏళ్ల వారికి పూర్తి మాత్రను చప్పరించి మింగిలా చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరవాత మాత్రలను వేయించేందుకు జిల్లా యంత్రగం అన్నీ ఏర్పాట్లు చేస్తోందన్నారు. 10న విద్యాసంస్థల్లో, 17న మ్యాపప్ రౌండ్ కార్యక్రమంలో మిగిలిన అందరితో ఆల్బెండజోల్ పాత్రలు తప్పక వేయించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖ, ఐసిడిఎస్, ఇతర అన్నిశాఖల సమన్వయంతో డీవార్మింగ్ డే జయప్రదం చేయాలని డిఎంహెచ్‌ఒ కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యాక్సినేషన్ అధికారి, జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి, ఎన్‌హెచ్‌ఎం, జిల్లా మీడియా ప్రచారణ అధికారి, ఎన్‌టిఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త, ఆర్‌బిఎస్‌కె మహిళా ఆరోగ్య అధికారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా రమణాచారి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- సీతమ్మధార : శిఖరం ఆర్ట్ థియేటర్స్ గొల్ల కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పౌర గ్రంథాలయంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారి 73వ జన్మదిన వేడుకలు ఆనంద నిలయం వృద్ధులు, అనాథలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.. కడప కలెక్టర్‌గా, ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌గా, టిటిడి ఇఒగా రమణారెడ్డి ఉత్తమ సేవలు అందించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ఆనంద నిలయం చిన్నారులతో బాలల దినోత్సవం నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న 20 మంది చిన్నారుల సంగీత, నృత్య ప్రదర్శనలు అలరించాయి. చిన్నారులకు జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా నాట్యాచార్యులు తాళ్లపాక సందీప్‌కుమార్, నాట్య గురువులు ఎ.వి.కృతిక, కె కరుణా మోహన్‌లను ముఖ్య అతిథులు డాక్టర్ మీగడ



నృత్యకళాకారులను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

శశిభూషణస్వామి ఎయు అసిస్టెంట్ ప్రొఫెసర్, థియేటర్ ఆర్ట్స్. సౌందర్య సురేష్, వాగ్దేవి నృత్యాలయం. నాట్య వసంత. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి సత్కరించారు. ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఎంవి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

పని భారాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి -ఆనందపురం: ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వివిధ సర్వేల పని భారాన్ని తగ్గించాలని, మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టబోయే రేషనైజేషన్ ప్రక్రియలో ఇప్పటికీ ప్రమోషన్ లేని ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి వారి అర్హతకు తగ్గ జాబ్ రోల్ రీడిజైన్డేట్ చేసి ప్రమోషన్‌కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కోరుతున్నారు. శనివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశం నిర్వహించి చర్చించారు. . ఈ సమావేశంలో వివిధ సర్వేలతో తమపై పని భారం ఏ విధంగా పడుతున్నది ఈ సర్వే కారణంగా ఇంజనీరింగ్ పనులను సకాలంలో చేయలేకపోతున్నామని ఆవేదన



సమావేశమైన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు

వెలిబుచ్చారు. దీనిపై అనేకసార్లు అధికారులకు, ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాలని నిర్ణయించారు. వారి స్పందన మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు.

10 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం :స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపల్ పి రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలతో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం లో మొత్తం 9 కళాశాలల విద్యార్థులు జనరల్ 367 మంది, వృత్తి విద్యాకోర్సులకు సంబంధించి 400 మంది ప్రాక్టికల్ పరీక్షలు రాస్తారని తెలిపారు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష సమయం ఉంటుందన్నారు.

ముగిసిన 'ప్లాన్' శిక్షణ

ప్రజాశక్తి -మధురవాడ : విద్యార్థులకు గుణాత్మకబోధన, ఆనందకర వాతావరణంలో అభ్యసన ప్రక్రియ జరగాలంటే శిక్షణలు అవసరమని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ అన్నారు. శనివారం చిన్నగదిలి మండలంలో శ్రీకాష్ ఎడ్యుకేషన్ స్కిల్స్ సెంటర్‌లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ నూమ్మెసీ (ప్లాన్) 9వ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ,విద్యార్థులను ప్రేమ పూర్వకంగా సంబోధించాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు పరచాలని సూచించారు. బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శించాలని, బోధనాభ్యాసన ప్రక్రియలో లోపాలను గుర్తించి సరిచేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా బోధనాభ్యసన సామగ్రిని డిఇఒ. డాక్టర్ ప్రేమ్‌కుమార్‌తోపాటు ఎపిసి డాక్టర్ చంద్రశేఖర రావు పరిశీలించి, వాటిని తయారుచేసిన ఐయిదుగురు ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ లక్ష్మి , విశాఖపట్నం, అల్లూరి జిల్లాలకు చెందిన 320 మంది ఉపాధ్యాయులు, చిన్న గదిలి సిఆర్‌పిలు, పిఇటిలు పాల్గొన్నారు.

చిన్న శ్రీనును కలిసిన వైసిపి నేతలు



చిన్న శ్రీనును కలిసిన వైసిపి రెండో వార్డు నాయకులు

ప్రజాశక్తి- భీమునిపట్నం : వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను జివిఎంసి రెండో వార్డు వైసిపి నాయకులు శనివారం విజయనగరంలో ఉన్న అతని నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. చిన్న శ్రీనును కలిసిన వారిలో పార్టీ నాయకులు నీలాపు సురేష్ రెడ్డి, శీరపు అప్పలరెడ్డి, చెట్ల త్రినాథ్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, బి రామారావుఉన్నారు

బోగస్ ఒప్పందాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి- సీతమ్మధార : మద్రాస్ ఫిల్టర్ కాఫీ పేరిట బోగస్ ఒప్పందాలు చేసుకుంటూ వ్యాపారులను దోచుకుంటున్న విజయవాడకు చెందిన కార్తీక్‌పై నగర పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు మద్రాస్ ఫిల్టర్ కాఫీ బ్రాండ్ యజమాని పరుచూరి యశ్వంత్‌కుమార్ తెలిపారు. శనివారం గురుద్వారా దరి ఒక హోటల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ,' రెండు తెలుగు రాష్ట్రాలలో విజయవాడ, విశాఖ ప్రాంతాల్లో 30కి పైగా కాఫీ అవుట్‌లెట్లు తనకు ఉన్నాయన్నారు. మద్రాస్ ఫిల్టర్ కాఫీ నకిలీ లోగోలతో, నకిలీ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఐడిలతో పలువురు వ్యాపారుల నుంచి విజయవాడకు చెందిన కార్తీక్ డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నాడని, అతనిపై ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో ఏడు కేసులు ఉన్నాయన్నారు. దీనిపై సిపికి ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో బాధితుడు నరేష్ , ఇంకా చైతన్య, సూర్య చైతన్య పాల్గొన్నారు.

నేడు మజ్జి అప్పారావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలో తర్లువాడ పంచాయతీలో మండల ఎంపిపి మజ్జి వెంకటరావు సోదరులు, వైసిపి సీనియర్ నేత మజ్జి అప్పారావు విగ్రహావిష్కరణ ఆదివారం ఉదయం ఉంటుందని ఎంపిపి మజ్జి వెంకటరావు తెలిపారు. నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, ఎంపిపి మజ్జి వెంకటరావు కోరారు.

వక్రీకరణల వెనుక కుట్రలు !

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి


ప్రభుత్వాలు చెబుతున్న, ఆడుతున్న, ప్రకటిస్తున్నవన్నీ అబద్దాలు కాకపోయినా, అందులో ఏమి దాచిపెట్టాయో, ఎంత వాస్తవం చెప్పాయో, వాస్తవాలను వక్రీకరించి ఎలా చెబుతున్నాయో తర్కించి చూడ్డం అవసరం. అవి చెబుతున్న అబద్ధాలను కూడా నిజాలనుకొని మోసపోయే అవకాశంలేకపోలేదు. ప్రభుత్వాలు తాము ప్రాతినిధ్యం వహించే సంపన్నుల లబ్ధి కోసం దాచిపెడుతున్న రహస్యాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబడితే కొన్ని వాస్తవాలైనా బయటకు వస్తాయి. అబద్ధాలపై చర్చ పెట్టి, ఎలా మోసగిస్తూవస్తున్నాయో ప్రజలకు చెప్పడం ఇప్పుడు మరింత అవసరం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మోడీ ప్రభుత్వం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీపై బిజెపి, దాన్ని నెత్తినెక్కించుకొని మోస్తున్న రాష్ట్రంలోని కూటమి పార్టీలు (టిడిపి, జనసేన) గొప్పగా చెప్పుకుంటున్నాయి. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు జరుగుతున్న ప్రయత్నాల్లో ప్యాకేజీ తమవల్ల వచ్చిందంటే, తమ వల్ల వచ్చిందని అవి చిందులేస్తున్నాయి. వాస్తవానికి స్వయంగా నడుస్తున్న విశాఖ స్టీల్‌ను నడవకుండా చేస్తున్నది ప్రభుత్వమే. కృత్రిమ సమస్యలు సృష్టించి ఆపసోపాల మధ్య నడిచేలా చేస్తున్నదిదే. సుదీర్ఘ కార్మిక పోరాటాల వల్ల తల ఎత్తుకొని తిరగలేకపోతున్న బిజెపి, కూటమి ప్రభుత్వం కార్మికులను, ప్రజలను నమ్మించేందుకు ప్యాకేజీ ఆట నేడు ఆడుతున్నాయి.

దీని ఆటలోని అబద్ధం గుర్తించి, సత్యాన్ని శోధించకపోతే మరికొంత కాలానికి శవపేటికపై స్టీల్‌పరిశ్రమను ప్రభుత్వాలు పెట్టనున్నాయి. పూర్తిస్థాయి కార్మికులు లేకపోయినా, ముడిసరుకు సరిగా సరఫరా చేయకపోయినా శత శాతం ఉత్పత్తి సాధించి తమ సంకల్పాన్ని చాటుకున్నారు ఉక్కు కార్మికులు. ఐదు నెలలుగా పూర్తిగా వారికి జీతాలు చెల్లించడంలేదు. హెచ్‌ఆర్‌ఎ, ఇన్సెంటివ్ ఇవ్వడంలేదు. బోనస్‌కు కోత పెట్టారు. ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 16 రెట్లు



పెంచింది. బొగ్గు, ముడిసరుకు సరఫరాకు కేంద్రం ఆటంకాలు కల్పించింది. ఇవన్నింటినీ తట్టుకొని స్టీల్ పరిశ్రమకు అంతర్జాతీయంగా ఉన్న వన్నె తగ్గకుండా ఉత్పత్తిని సాధిస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించడానికి, పరిశ్రమ నిర్వహణకు ఈ ప్యాకేజీ నిధులు వినియోగించకుండా అప్పులు తీర్చడానికి ఉపయోగించడం వెనుకదాగున్న ప్రభుత్వ కుట్రను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. స్వయం శక్తితో నడిచే విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఎందుకు కేటాయించరని కార్మికులే కాదు, వారికి తోడుగా పౌరులూ నినదించాలి. ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టాలన్న బిజెపి, దాని మద్దతుదారులను నిలదీయాలి. పరిశ్రమ పెట్టని ప్రయివేటు స్టీల్ ఆర్సెలార్ మిట్టల్‌కు సొంత గనులు కేటాయించాలని ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు... విశాఖ స్టీల్‌కు సొంత గనులు కేటాయించాలని ఎందుకు అడగడంలేదో జనం ప్రశ్నించాలి.

రాష్ట్ర విభజన చట్టంలోని హామీ ప్రకారం ఇవ్వక తప్పని పరిస్థితి నెలకొనడంతో విశాఖ రైల్వేజోన్ ప్రకటించినా, తన అయిష్టతను కేంద్రం ప్రదర్శించుకుంది. వాల్తేరు డివిజన్‌ను ముక్కలు చేసింది. ప్రజల ఆకాంక్షలతో నిమిత్తం లేకుండా విభజించింది. ప్రభుత్వ ప్రకటిత, ప్రజల వాంఛిత అభివృద్ధి వైరుధ్యంలోని మర్మమెరిగి మసలుకోకపోతే సామాన్యులకు మరింత నష్టం జరుగుతుంది. ప్రజల మేలుకోరి నిస్వార్థంగా పనిచేసే శక్తులు, వ్యక్తులకు నేడు అవకాశం కల్పించాలి. విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ హక్కుల కోసం పనిచేసే పోరాట అనుభవం కలిగిన కోరెడ్ల విజయగౌరి ఉత్తరాంధ్ర పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నేడు పోటీ చేస్తున్నారు. ఈ సందర్భాన్ని ఉపాధ్యాయులు ఉపయోగించుకొని విజయగౌరిని శాసన మండలికి పంపించడానికి కృషి చేయాలి. పోరాటం ఎప్పుడూ శక్తివంతమైనదే. సమస్యలతో బాధపడే తరగతులు ఒకటై పోరాడితే ఎలా వాటి నుంచి బయటపడవచ్చనేది అనుభవాలు చెబుతున్నాయి. నాన్ షెడ్యూల్ ప్రాంతంలోని రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ నీలబంద ఆదివాసులకు 76 ఏళ్లుగా లేని విద్యుత్ సౌకర్యం సిపిఎం నేతృత్వంలో పోరాడి ఇటీవల పొందగలగడం స్ఫూర్తినిస్తోంది.



పేదలకు నూతన వస్త్రాలు అందిస్తున్న గేదెల, అల్లంకి తదితరులు

దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

మండలంలోని మంగళాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి తీర్థం సందర్భంగా మాజీ సర్పంచ్ అల్లంకి వెంకట అప్పారావు సొంత నిధులతో సమకూర్చిన నూతన దుస్తులను పేదలకు విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ చేతులు మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పేదలకు దుస్తులు పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ తమరాన దాసు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజిబాబు మృతి

ప్రజాశక్తి- అనకాపల్లి



జేజిబాబు (ఫైల్‌ఫొటో)

అనకాపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం నాయకులు కోటిపల్లి జేజిబాబు శనివారం ఆకస్మిక మృతి చెందారు. ఆయన ఐదేళ్లపాటు కౌన్సిలర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు అనుచరునిగా వ్యవహరించారు.కస్పా వీధికి చెందిన ఈయన విశ్వబ్రాహ్మణ సంఘానికి, స్వర్ణకారుల సంఘానికి నాయకత్వం వహించి కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం దాడి వీరభద్రరావుకు అనుచరునిగా, టిడిపి నాయకునిగా ఉన్నారు. జేజిబాబుకు భార్య, కుమారులు ఉన్నారు.

భావనారాయణ కల్యాణోత్సవం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లిలో మార్చి 2న జరగనున్న శ్రీభావనారాయణ స్వామివారి కల్యాణోత్సవం కరపత్రం స్థానిక అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సూరిశెట్టి సూరిబాబు, అనకాపల్లి పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు పంపాన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, కోశాధికారి కాకి ధర్మ, వానపల్లి జగ్గారావు, మాజీ సర్కిల్ ఇన్స్పెక్టర్, కన్వీనర్ తిప్పన అప్పారావు, కమిటీ సభ్యులు దొడ్డి చిన్నారావు, ఆకుల వెంకట అప్పారావు, సూరిశెట్టి భావన ఋషి, కాపు శంకర్రావు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు



శ్రీనివాస్ వర్మకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాగజగదీష్ తదితరులు

కేంద్ర సహాయ మంత్రిని కలిసిన నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూప రాజు శ్రీనివాస్ వర్మను శనివారం టిడిపి రాష్ట్ర నిర్వాహకకార్యదర్శి, భీమవరం నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిశీలకులు బుద్ధ నాగజగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు కన్నూరు లక్ష్మణరావు, కన్నూరు వాసు ఉన్నారు.

నేడు పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్ల సంఘం పదో వార్షికోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

అఖిలభారత పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ పెన్షనర్ల సంఘం పదో వార్షికోత్సవం అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరుగుతుందని సంఘం అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సూర్యనారాయణ, కే.రాజారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘం కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ డీఎస్‌యు నాగేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నారని, సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండల కేంద్రం కె.కోటపాడులో నూతనంగా నిర్మించిన వాసవి మాత దేవాలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం జరిగింది. దీనికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక పురోహితులు గొరుగుంత రమేష్ బాబు ఆధ్వర్యంలోని వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేపాడ మండలం బానాదికి చెందిన చిన్న పిల్లల కోలాటం అందరినీ అలరించింది. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ సభ్యులు, వైశ్యల కుటుంబాల సమేతంగా పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు.



ఎమ్మెల్యే బండారును సత్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

జీవిత బీమా ఏజెంట్ల సమస్యలపై చలో ఢిల్లీ

ప్రజాశక్తి-అనకాపల్లి

జీవిత బీమా ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఏఓఐ) డివిజన్ ప్రెసిడెంట్ ఎం.నాగరాజు తెలిపారు. స్థానిక ఏఓఐ కార్యాలయంలో శనివారం యల్ఐసి ఏజెంట్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం జీవిత బీమా ఏజెంట్లకు వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా జరుగుతుందని, దీనికి విశాఖపట్నం డివిజన్ నుండి సుమారు 800 మంది ఏజెంట్లు హాజరవుతున్నామని చెప్పారు. ఇన్సూరెన్స్ ప్రీమియం మీద జియస్‌టిని ఎత్తి వేయాలని, పాలసీ హోల్డర్స్‌కి బోనస్‌లు పెంచాలని డిమాండ్ చేశారు. ఏజెంట్స్ మీద విధించిన క్లా బ్యాక్ తొలగించాలని, గ్రామీణ ప్రాంతం ప్రజల ఆర్థిక పరిస్థితికి అనుకూలంగా మినిమం బాండ్ వ్యాల్యూ లక్ష చేయాలని కోరారు. ఈ సమస్యలపై దేశ వ్యాప్తంగా సుమారు లక్షా యాభైవేల మంది ఏజెంట్లతో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు పెంటకోట సైదునాయుడు, కార్యదర్శి కరణం మాణిక్యారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గొర్లి శంకరరావు, కోశాధికారి రొంగలి అప్పారావు, సీనియర్ మాజీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పీలా శ్రీనివాసరావు, మాజీ బ్రాంచ్ అధ్యక్షులు ఉప్పునూరి అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ బితా రాము, కొణతాల నూక అప్పారావు, చింత సురేష్, యస్ సత్యారావు, బొట్టా మారాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ నేత నాగరాజు



ఎపియుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవిందును సత్కరిస్తున్న దృశ్యం

గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న పీలా, రాంకీ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట శ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి భీమరశెట్టి రాంకీ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వేగి గోపికృష్ణ, పెంటకోట రాము, కాంగ్రెసు సతీష్, వేగి దొరబాబు, పెంటకోట తాతారావు, వేగి వెంకటరావు, సిదిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యునిగా రాజు




ప్రజాశక్తి-అనకాపల్లి : శ్రీకాకుళంలో జరిగిన ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలో సంఘం రాష్ట్ర సమితి సభ్యునిగా అనకాపల్లి నుంచి వియ్యపు రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అందరికీ విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని, లేకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన వెంటనే మెగా డీఎస్సీతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొండవాగులో పడి బిటెక్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి-మారేడుమిల్లి : స్నేహితులందరూ ఏజెన్సీ ప్రాంతానికి విహారానికి రాగా, విషాదం చోటుచేసుకుంది. కొండవాగులో పడి బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... ఎన్టీఆర్ జిల్లా అమరావతి ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నాగులపాటి నాగమల్లేశ్వరరావు (19), మరో ఏడుగురు స్నేహితులు మారేడుమిల్లి మండలంలోని గుడిస పర్యాటక ప్రాంతం సందర్శనకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆకు మామిడికోట సమీపంలోని సంఘవ వాగు సమీపంలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లారు. వారిలో నాగమల్లేశ్వరరావు ప్రమాదవశాత్తు కాలుజారి వాగులో మునిగిపోయాడు. ఇది గమనించిన స్నేహితులు స్థానికులకు తెలియజేయగా, ఆకు మామిడి కోట గ్రామస్తులు, వేజువాడ గ్రామానికి చెందిన మరికొందరు గిరిజనులు కలిసి వాగులో గాలింపు చర్యలు చేపట్టగా నాగమల్లేశ్వరరావు మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న మారేడుమిల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించి, తోటి స్నేహితుల వద్ద సమాచారం తెలుసుకున్నారు. దీనిపై మారేడుమిల్లి ఎస్ఐ ఎస్కే సాదిక్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరంలో శివాలయం నిర్మాణానికి సబ్బవరం పంచాయతీ సాయినగర్ ఎస్సీ కాలనీకి చెందిన గొల్ల అర్జున్ రూ.25,116 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీకి అందజేశారు. అంతకాపల్లి పంచాయితీకి చెందిన గొర్లి ముత్యాల నాయుడు రూ.5116 విరాళం ఇచ్చారు. విరాళాలు ఇచ్చిన అర్జున్, ముత్యాల నాయుడులకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెద్దం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, కర్రి బాబు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

టిడిపిలో అంతర్గత కుమ్ములాటలు

ఎమ్మెల్యే బండారు పట్టించుకోకపోవడంపై కార్యకర్తల విస్మయం



ప్రజాశక్తి-దేవరాపల్లి

మాడుగుల నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల మధ్య అంతర్గత కుమ్ములాటలు చాప కింద నీరుల రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పార్టీ పరువు కోసం కొంతమంది ఆలోచించి ఆచీతూచి అడుగులు వేస్తుంటే.. మరి కొంతమంది ఆధిపత్య పోరు కోసం పాకులాడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలోని దాదాపు అన్ని పంచాయతీలలోనూ ఈ పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి. గ్రామాలలో తెలుగు తమ్ముళ్ల మధ్య నెలకొన్న గ్రూపు తగాదాలను సరి చేయాల్సిందిపోయి మౌనం ఊహించడం పట్ల పలువురు నాయకులు ఎమ్మెల్యే తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

పార్టీలో పాత, కొత్త నాయకుల మధ్య ఇప్పటికే పలుచోట్ల పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనేలా ఉంది. ఎమ్మెల్యే బండారు గ్రామాలలో పర్యటించినప్పుడు ఒక గ్రూపు ఉత్సాహంగా ముందుకు అడుగులు వేస్తే, మరో గ్రూపు ముఖం చాటేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే పరిస్థితి దాదాపు అన్ని గ్రామాలలో నెలకొందని పార్టీ నాయకులే బాహాటంగా చెబుతున్నారు. ఒకపక్క రాష్ట్రంలో పార్టీ కోటి సభ్యత్వాలు పూర్తి చేసుకున్న ఆనందంలో ఉంటే, నియోజకవర్గంలోని మాత్రం పార్టీ శ్రేణులు గ్రూపుల గోలతో పార్టీపై అసంతృప్తి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కొంతమంది పార్టీ సభ్యత్వాలపై ప్రత్యేక శ్రద్ధ చూపలేదని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. వర్గ విభేదాల కారణంగానే ఆశించిన స్థాయిలో సభ్యత్వాలు నమోదు కాలేదని పలువురు టిడిపి నాయకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలను ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంపై పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సరిదిద్దకపోతే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం కలగక తప్పదని, నియోజకవర్గంలో టిడిపి కేడర్ పక్క చూపులు చూసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని ఆ పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

ప్రాథమిక విద్యలో పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం కీలకం

డిఇఒ అప్పారావు నాయుడు



మాట్లాడుతున్న డిఇఒ అప్పారావు నాయుడు

ప్రజాశక్తి-సబ్బవరం

ప్రాథమిక విద్యా బోధనలో పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం కీలక పాత్ర పోషిస్తాయని, ఉపాధ్యాయులు ప్రాథమిక విద్యాబోధనలో విద్యార్థులకు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు సూచించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 1, 2 తరగతులు బోధిస్తున్న సుమారు 1212 మంది ఉపాధ్యాయులకు మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో గత ఏడాది డిసెంబర్ 16 నుండి ఈ నెల 8వ తేదీ వరకు జరిగిన శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఇఒ అప్పారావు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి వసతులు కల్పించిన లా వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో తప్పనిసరిగా అమలు చెయ్యాలని సూచించారు. ఎఎంఒ మురళి మోహన్ పట్నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించడంలో సహకారం అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వెండర్గా ఉన్న జితేంద్రకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఆర్పిలు, డిఆర్పిలు, టీం సభ్యులు పాల్గొన్నారు.

మన్యం బంద్ను విజయవంతం చేయండి



పాడేరులో పోస్టర్ను ఆవిష్కరిస్తున్న విశ్వేశ్వరరాజు, సురేంద్ర, అప్పలనర్స

ప్రజాశక్తి-పాడేరు : 1/70 చట్టాన్ని సవరణలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ నెల 11, 12 తేదీల్లో తలపెట్టిన 48గంటల నిరవధిక మన్యం బంద్ విజయవంతం చేయాలని అఖిలపక్ష ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు సారథ్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వివిధ సంఘాల నేతలు బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బంద్లో గిరిజనులంతా ఏకతాటిపై వచ్చి ఆదివాసీ హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ, డివిఎల్ఓ కేంద్ర ప్రతినిధి ఎస్.మాణిక్యం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు, వైఎస్ఆర్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, ఎస్టిసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.సూర్యనారాయణ, సీఐటీయూ కార్యదర్శి సుందర్రావు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.జగన్మోహన్రావు, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.


అరకులోయరూరల్ : ఆదివాసి గిరిజనులకు గుండెకాయ వంటి 1/70 చట్టం సవరణపై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చేపట్టిన మన్యం బంద్ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు పిలుపునిచ్చారు. అరకులోయ మండలంలోని శనివారం దండకారణ్య కళాశాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో ఉన్న ఉన్న ఖనిజ సంపద కొల్లగొట్టే విధంగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు. 2000 సంవత్సరంలో దుబాయ్ కంపెనీకి చింతపల్లి జర్రెలలో సుమారు 515 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాల తవ్వకాలకు ఒప్పందం చేసి ఆదివాసి బిడ్డలకు అన్యాయం చేయాలని చూశారని, దీనికి వ్యతిరేకంగా ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మన్యం ప్రజలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. చాప కింద నీరులా అరకువేలి మండలం మాదల పంచాయతీ దాబుగుడ, సిరగం పంచాయతీ గ్రామాల పరిధిలో నల్ల క్వారీ చేపట్టాలని సర్వేలు చేస్తున్నారన్నారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న చట్టాలు తొలగించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, చట్ట వ్యతిరేకమైన విధానాలు ఏజెన్సీలో అమలు చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.

తులసిమాంబ ఆలయ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి- మునగపాక : మండలంలోని మడకపాలెం గ్రామంలో బాల తులసిమాంబ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు వీరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

మునగపాక : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గల రాముల వారి ఆలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు గణపతి, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

శ్రీ ప్రకాష్‌లో ముగిసిన యువజనోత్సవాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన స్పందన యువజనోత్సవాలు- 2025 శనివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా ఆంధ్రా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్, ఆచార్య ఈ ఎన్ ధనుంజయరావు, శ్రీ ప్రకాష్ పూర్వ విద్యార్థి, ఫోరెన్సిక్ సైంటిస్ట్ పివిఎస్ బి.చలపతి హాజరయ్యారు. ముందుగా చరవాణి (మొబైల్ ఫోన్)తక్షణ ప్రజాదరణకు దారి తీస్తుందా లేదా మానవ దివాలాకు దారి తీస్తుందా? అనే ఆంశంపై శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎం వి వి ఎస్ మూర్తి (సంధాన కర్త) గా విద్యార్థులతో చర్చాగోష్టి నిర్వహించారు. అనంతరం ఆంధ్రా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్, ఆచార్య ధనుంజయరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువజనోత్సవాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీస్తాయని, ఇటువంటివి నిర్వహిస్తున్న శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులు బాగా చదివి కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. నేడు టెక్నాలజీ పరంగా ప్రపంచంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చు కోవాలన్నారు.తన తనయుడు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లోనే చదివి బాస్కెట్ బాల్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున ఆడారని, ఇప్పుడు అమెరికా లో చికాగోలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గా జాబ్ చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కాలేజీ జీవితాన్ని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపాలని, కానీ తల్లిదండ్రుల కోరిక ప్రకారం నడుచుకోవాలని సూచించారు. తెలివితేటలూ, కష్టపడే తత్వం ప్రతీ ఒక్కరినీ ఉన్నత శిఖరాలకు చేర వేస్తాయన్నారు.



మాట్లాడుతున్న ఎయు రిజిస్ట్రార్ ధనుంజయరావు

ఫోరెన్సిక్ సైంటిస్ట్ పివిఎస్‌బి చలపతి మాట్లాడుతూ, మనం ఎంచుకున్న రంగంలో రాణించాలంటే అందుకు సరైన జ్ఞాన సముపార్జన అవసరమన్నారు.విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచే విధంగా వారిని తీర్చిదిద్దడానికి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు తమ లక్ష్య సాధనకు ప్రణాళికలు రూపొందించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ శ్రీ సిహెచ్. వి.కే నరసింహారావు, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఏ.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పయనీర్ బాధితులతో చర్చలు

- హామీల మేరకు ఆందోళన విరమణ



హామీ పత్రాన్ని అందుకుంటున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -కోటవురట్ల:మాకవరపాలెంలో పయనీర్ కంపెనీ భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, కాలుష్యం పెరుగుతుందని పరిసర ప్రాంత ప్రజలు గడిచిన నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాన్ని శనివారం ముగించారు. ఈ మేరకు ఆందోళన కారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి లారీ యాజమాన్య సంఘాలు, పయనీర్ కంపెనీ ప్రతినిధులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన కార్యక్రమాన్ని విరమిస్తున్నట్లు శెట్టిపల్లి సర్పంచ్ అల్లు రామానాయుడు తెలిపారు,

కాగా ఈ ఆందోళన కార్యక్రమాన్ని పక్కదారి పట్టిస్తున్నారని పలు సంఘాల నాయకులు సహా పరిసర ప్రాంతావాసులు నుండి సర్వత్రా చర్చ సాగుతోంది. క్వారీ లారీలతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణకు అందజేశారు. నర్సీపట్నం ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో లారీ యజమానుల చర్చలు, తదితర అంశాల పరిసర ప్రాంత మండల వాసుల్లో పట్ల చర్చ మొదలైంది, 100 అడుగుల రోడ్డు నిర్మాణం, భూ నిర్వాసితులకు మౌలిక వసతుల కల్పన, వెంకటాపురం ధర్మవరం గ్రామాలను ఖాళీ చేయించడం, ప్రతి గ్రామానికి ఆర్ ఓ ప్లాంట్, పిల్లలకు స్కాలర్షిప్లు,మెడికల్ కిట్లు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, పయనీర్ కంపెనీ ఆక్రమించిన ప్రభుత్వ భూములు చెరువులు తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం వంటి 17 డిమాండ్లు ను ప్రభుత్వ అధికారులకు విన్నవించారు. అయితే విన్నవించిన ఈ డిమాండ్లలో అన్ని హామీల అమలుపై ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



పూజలు చేస్తున్న స్పీకర్ అయ్యన్న దంపతులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నర్సీపట్నం శ్రీ షిరిడిసాయి ఆలయాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయలు అయ్యన్నపాత్రుడు, సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, గత 23 సంవత్సరాలుగా స్వామివారి లక్ష ప్రమిదల దీపారాధన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ చింతల పాత్రుడు, ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల చింతల పాత్రుడు (చింటూ), వైస్ ప్రెసిడెంట్ బొంతు రమేష్, సెక్రటరీ వేగిసాని రాజు, కోశాధికారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

గొలుగొండ:భీష్మ ఏకాదశి సందర్భంగా దారమఠం ఉమాదార మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తుల గ్రామ సందర్శన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దారపాలెం, కొత్తపాలెం, గొలుగొండ, జోగుంపేట జంక్షన్, కొత్తజోగంపేట జానకిరాంపురం, నరసింగపల్లి, పాత మల్లంపేట మీదుగా ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద్, అడిగర్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది పెద్ద బజారు వీధిలో ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. అర్చకులు దొంతుకుర్తి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ చేపట్టారు. రాత్రి 8 గంటల నుండి కల్యాణ వేడుక నిర్వహించారు. గ్రామ పెద్దలు పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలోని పలు గ్రామాల్లో శనివారం భీష్మ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. భీష్మ ఏకాదశి పురస్కరిం చుకుని ఉపమాక మెరకవీధి రామాలయంలో శ్రీనివాసా భక్త సమాజం ఆధ్వర్యంలో 24 గంటల పాటు ఏకాహం భజన కార్యక్రమం చేపట్టారు.పలు గ్రామాల నుంచి వచ్చిన భజన సమాజ బృంద సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో భక్తులు పోటెత్తారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, సంఘర్షణపల్లి కృష్ణమాచార్యులు, శేషాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సబ్బవరం : మండలంలోని మొగలిపురం రామాలయంలో భీష్మ ఏకాదశి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. భీష్మ ఏకాదశి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణ ఉత్సవంలో వైసిపి పెందుర్తి నియోజకవర్గ నాయకులు గండి రవికుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చింతా వెంకట సూర్యనారాయణమూర్తి, గంప వెంకట సన్యాసిరావు, చింతా సుబ్రమణ్యం, గ్రామపెద్దలు బైలపూడి సత్యం, దేముడు, ఐడి బాబు, గ్రామ ఉప సర్పంచ్ సిరపరపు వాసు, కరక రాము, గురి శ్రీను పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ పరిధి సుబ్బారాయుడుపాలెంలో శనివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గణేష్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అన్న సమారాధనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తమరాన శ్రీను, మున్సిపల్ కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ, నాయుడు, బుల్లి దొర పాల్గొన్నారు.



ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



రక్తదానం చేస్తున్న దాతలు

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్థానిక సంపత్ వినాయక రక్త పరీక్ష కేంద్రం వద్ద హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ తూబిరి మల్లేష్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్, మథర్ బ్లడ్ సెంటర్ (తుని) సౌజన్యంతో 8వ సారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేసిన వారిని సత్కరించి ప్రశంసా పత్రాలను ఇచ్చారు.

మాఘ పౌర్ణమి జాతరకు ప్రత్యేక బస్‌లు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మాఘ పౌర్ణమి జాతర సందర్భంగా నర్సీపట్నం నుండి రేవు పోలవరంనకు ఈనెల 11వ తేదీ మంగళవారం సాయంత్రం నుండి 12వ తేదీ బుధవారం సాయంత్రం వరకు నర్సీపట్నం డిపో నుండి 35 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. ధీరజ్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రత్యేక బస్సులు నర్సీపట్నం నుండి రేవు పోలవరం నకు 15 బస్సులు, అడ్డరోడ్డు నుండి రేవు పోలవరం నకు 15 బస్సులు, కర్రివానిపాలెం నుండి రేవు పోలవరం నకు 4 బస్సులు మరియు కొడవటిపూడి వెంకటాపురం నుండి 1బస్సు నడుపను న్నామన్నారు. భక్తులు ఈ సదవకాశంను వినియో గించుకోవాలని కోరారు.



నివాళి అర్పిస్తున్న గణేష్

మాజీ సర్పంచ్ అప్పారావుకు నివాళి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవి పేట సర్పంచ్ పందిరి సత్యనారాయణ తండ్రి మాజీ సర్పంచ్ పందిరి అప్పారావు పెద్ద ఖర్మ కార్యక్రమం శనివారం కృష్ణదేవిపేటలో నిర్వహించారు. నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఏఎల్.పురం సర్పంచ్ లోచల సుజాత, సీహెచ్.నాగాపురం సర్పంచ్ రఘురామచంద్రరావు పాల్గొన్నారు.

ఒడిశా సిఎం అనుచిత వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు :గిరిజన మహిళలపై ఒడిశా సిఎం అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆదివాసి గిరిజన మహిళ సంఘం (ఐద్వా) అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరి, విజయ శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఈశ్వరి మాట్లాడుతూ, గిరిజన మహిళలను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలకు మనోభావాలు దెబ్బతీశారన్నారు.ఆదివాసి గిరిజన మహిళలకు ఒరిస్సా ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆదివాసి మహిళలు ఏకమై రాస్తారోకోలు, ర్యాలీలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఐద్వా మండల కార్యదర్శి విజయ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న మహిళలను చిన్నచూపు చూస్తూ, కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఖండించారు. జీవనశైలి ని ఉద్దేశించి మాట్లాడడం సమంజసం కాదన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటన వచ్చిందని, అదే నిజమైతే ఔట్సోర్సింగ్ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు, టి.నూకరాజు, ఉరుకూటి రాజు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ ను రద్దు చెయ్యాలని గురువారం జరిగిన మంత్రివర్గం తీర్మానించి నట్లు పత్రికల్లో వచ్చిందని, ఈ ప్రకటనతో ఆప్కాస్‌లో ఉన్న ఔట్సోర్సింగ్ కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొందని చెప్పారు.ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందన్నారు. ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ ఏర్పాటు కాకముందు జివిఎంసి ప్రతి సెక్షన్ లో దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీతభత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదన్నారు. ప్రతి నెలా జీతాలు చెల్లించేవారు కాదన్నారు. 5 నుండి 6 నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని చెప్పారు. కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా వారి దగ్గరే పెట్టుకుని వేధించేవారన్నారు. ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నింటికీ చెల్లు చీటీ పడిందన్నారు.గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగాలు పర్మనెంట్ చేస్తామన్న హామీని కార్మికులందరూ నమ్మారు కానీ,వైసిపి ప్రభుత్వం ఉద్యోగాలు పర్మనెంట్ చెయ్యలేదని చెప్పారు. టిడిపి,జనసేన కూటమి ప్రభుత్వం ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ సెక్షన్ విభాగాలలో, ఔట్ సోర్సింగ్ ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఉద్యోగాలు పర్మినెంట్ చేసే దిశగా కాకుండా దళారీ వ్యవస్థను తెచ్చిపెట్టేటట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని, మరో పోరాట చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జె.ఆర్ నాయుడు,ఎం. ఈశ్వరరావు, గొలగాని అప్పారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు


పుస్తకావిష్కరణ చేస్తున్న కవులు

ఘనంగా పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -నక్కపల్లి: ప్రముఖ కవయిత్రి, అభినవ మొల్ల వేదాలగాయత్రీదేవి రచించిన షడ్భుజ వేంకటేశ్వర శతకాన్ని శనివారం తరిగొండ వెంగమాంబ సాహిత్యపీఠం వ్యవస్థాపకులు వేదాలగాయత్రీదేవి అనంతచ్ఛంధం, నానీస్ మహతీ ఛానల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీబంధు బాల సుబ్రహ్మణ్య శర్మ ముఖ్య అతిధిగా విచ్చేసి ఆమె సేవలను కొనియాడారు. ఈ రచన శతకసాహిత్యరచనలోనే ఒక అపూర్వమైన అద్వితీయ ఘట్టమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, ప్రముఖ కవి,పండితులు, విశ్రాంత ఉపాధ్యాయులు లింగాల యాజ్ఞవల్క్యశర్మ, కంది కందిశంకరయ్య, మెరుగుమిల్లి వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలు అందుకున్నవారితో అతిథులు

చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి -నక్కపల్లి: నానీస్ మహతీ ఛానల్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న సీనియర్స్ విభాగం పద్యపఠనం పోటీలలో విశేష ప్రతిభ కనబరచిన నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్ విద్యార్థులకు శనివారం ఉపమాకలో ప్రశంసాపత్రాలు అందజేసినట్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు తెలియజేశారు. పద్యగురువు బాల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రతీనెలా నాలుగవ ఆదివారం జూమ్ ద్వారా ఈ పోటీలను నిర్వహించి ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు.బాల సుబ్రహ్మణ్య శర్మ తెలుగు సాహిత్యంలో ఎనలేని సేవలను అందిస్తున్నారని,ఎందరినో విద్యార్థుల ను బాల కవులుగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, వేదాల గాయత్రీదేవి, కంది శంకరయ్య, మెరుగుమిల్లి వేంకటేశ్వరరావు, కవి పండితులు భమిడిపాటి కాళిదాసు, మెరుగుమిల్లి వేంకటేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా వీటిని అందించారు.

నూకరాజు కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కొత్తఎల్లవరం జనసేన ఎంపిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన వడపర్తి గ్రామానికి చెందిన ఈర్లె నూకరాజు(బోస్) కుటుం బానికి అన్ని విధాలా అండా ఉంటామని ఆ పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ ఇన్‌చార్జ్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీరసూర్య చంద్ర అన్నారు. శనివారం ఈర్లె నూకరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న నేతలు

ప్రణాళికకు లలిత కళా విదూషి అవార్డు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: నగరానికి చెందిన శ్రీ శారదాంబ నృత్య పీఠం నృత్య కళాకారిణి చెన్నా ప్రణాళికకు లలిత కళా విదూషీ అవార్డు లభించింది. శ్రీ శ్యామలానంద నాథ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన రాజమాతంగీశ్వరి దేవి షోడశ నవరాత్రి మహెూత్సవములులో అద్భుతమైన కళా ప్రదర్శన చేసి అందరినీ ఆహ్లాదమైన నృత్యంతో ఆకట్టుకున్నందుకు గానూ ఈ అవార్డుతో సత్కరించారు. ఇదివరలో చెన్నా ప్రణాళిక సుమారు 300 పైగా నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా చెన్నా ప్రణాళిక మాట్లాడుతూ... తనకు శాస్త్రీయ నృత్యంలో మెలుకువలు నేర్పి అవార్డ్ అందుకునే స్థాయికి తీసుకు వచ్చిన గురువు,నాట్యాచారులు పైడిరాజుకు, అవార్డ్ అందించిన శ్యామలానంద నాథ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు నృత్య అకాడమీల గురువులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


అవార్డుతో చెన్నా ప్రణాళిక

అంతర్జాతీయ విద్యా మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: ఐడిపి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సంపత్ వినాయక గుడి సమీపంలోని ఐడిపి కార్యాలయంలో అతిపెద్ద అంతర్జాతీయ విద్యా మేళా నిర్వహించారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ ఆస్ట్రేలియా, కెనడాలో ఉన్నత విద్య అభ్యసించదలచిన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 16 విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు హాజరయ్యాయన్నారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ స్థాయిలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.తమ విద్యా లక్ష్యాలకు అనుగుణంగా వ్యక్తిగత సలహాలు, మార్గదర్శకాన్ని పొందారు. ఈ సందర్భంగా ఐడిపి ఎడ్యుకేషన్ రీజినల్ డైరెక్టర్ పియూష్ కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నం ఎప్పటినుంచో అంతర్జాతీయ విద్యకు ప్రాధాన్యత కలిగిన విద్యార్థుల కేంద్రంగా ఉందన్నారు. విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన సమాచారం, వనరులు నిపుణుల మార్గదర్శనం అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందు ఉంటామన్నారు. ప్రపంచ స్థాయిలో విజయం సాధించేందుకు కావలసిన పూర్తి అవగాహన అందించడమే తమ లక్ష్యం అన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి


సమావేశంలో పాల్గొన్న సుమన్ కుమార్ బేరీ తదితరులు

ప్రజాశక్తి పాడేరు : ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగు పడాలని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ తెలిపారు.. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆకాంక్ష బ్లాక్ ల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారు మూల గ్రామాలను మరింత వేగంగా అభివృద్ధి చెందాలన్నారు. వైద్య ఆరోగ్య సేవలు, పోషకాహారం, వ్యవసాయం నీటిపారుదల సదుపాయాలు, ఆర్థిక చేకూర్పు, నైపుణ్యాభివృద్ధి, మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలపై సమీక్షించారు. నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధుల వినియోగంపై అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి ప్రసవాలకు ప్రజలు స్వయంగా వస్తున్నారా, ఇంటి వద్ద ప్రసవాలకు ఆసక్తి చూపిస్తున్నారా అని అధికారులను ప్రశ్నించారు. అటవీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తున్నారని ఆరా తీసారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్ధిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్వాడీ, వైద్య సిబ్బంది మారుమూల గ్రామాలలో పర్యటించి ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన కల్పించడంతో ప్రసవాలు పెరిగాయని అధికారులు వివరించారు.

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని, రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహదారుల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మిస్తామన్నారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్ధిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు.
ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. విడివికే ఉత్పత్తులు బ్రాండింగ్ పై వివరించారు. 2.46 లక్షల మంది గిరిజన రైతులు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని వివరించారు. మరో లక్ష ఎకరాలలో కాఫీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశించిందన్నారు. నీతి ఆయోగ్ ఉపాధ్యాక్షులు ముందుగా స్థానిక గ్రంధాలయాన్ని సందర్శించారు.ఈ సమావేశంలో నీతి ఆయోగ బృందం సభ్యులు పార్థసారథి రెడ్డి, ఎ. ఎ. ఎం. కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్. సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంప చోడవరం ఐటిడిఏ పి.ఓ కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాషా, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, ఐసి డి ఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎల్. రజని, నీతి అయోగ్ కోఆర్డినేటర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విశ్వనాథ్ సత్తా

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: రాజస్థాన్ రాష్ట్రంలో అళ్వార్ జరిగిన 44వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్-2025 పోటీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం రంగినివలస గ్రామానికి చెందిన గిరిజన యువకుడు కొర్ర విశ్వనాథ్ సత్తా చాటి నాలుగు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఆళ్వార్ రాజ్ రిషి కాలేజీ స్పోర్ట్స్ గ్రౌండ్లో ఈనెల 6,7,8 తేదీల్లో మూడు రోజుల పాటు పరుగు పందెం, వివిధ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పాల్గొన్న కొర్ర విశ్వనాథ్ 400 మీటర్ల పరుగుపందెంలో రెండోవ స్థానం, 400 మీటర్ల రిలే పరుగులు పందెంలో మొదటి స్థానం, లాంగ్ జంప్ మూడో స్థానం, 1500 మీటరు పరుగులు పందెంలో రెండోవ స్థానం సాధించి నాలుగు బంగారు పతకాలను గెలుచుకుని సొంతం చేసుకున్నాడు. ఇప్పటివరకు వివిధ అథ్లెటిక్స్ మీట్ పరుగు పందెంలో పలు కేటగిరీల నుంచి 11 పతకాలను సాధించినట్టు ఆయన విలేకరులకు తెలిపారు.